ఫిర్యాదులపై దృష్టి పెట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలుపుతూ కలెక్టర్ ఎండార్స్ చేశారు. ప్రజావాణికి 25 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులు పరిష్కరించి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

మేడిపల్లి టోల్ వసూళ్లను నిలిపివేయాలి

కాటారం, డిసెంబర్ 30 : మండలంలోని మేడిపల్లి (బస్వాపూర్)లోని టోల్ ప్లాజా వద్ద టోల్ వసూళ్లను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు జక్కు శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో జరిగిన ప్రజావాణిలో ఆయన వినతిపత్రం ఇచ్చారు. టోల్‌ప్లాజా వద్ద కనీస వసతులు లేవని, రోడ్డు కూడా సక్రమంగా లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయమై అక్టోబర్‌లో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోలేదన్నారు. కనీస వసతులు సమకూర్చి, రోడ్డు మరమ్మతు చేపట్టే వరకూ వసూళ్లను నిలిపివేయాలని ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరారు.

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

ములుగురూరల్, డిసెంబర్ 30 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సోమవారం ములుగులోని జూనియర్ కాలేజీ విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మమన్, రోహిత్, సాయి రామ్, శ్రీనాథ్, శ్రీతన్, అరుణ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నిరుపేదల పేర్లు గల్లంతు

టేకుమట్ల, డిసెంబర్ 30 : ఇటీవల ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదల పేర్లు ఆన్‌లైన్‌లో కనపడడం లేదని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అనేక మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారని, తీరా చూస్తే వారి వివరాలు ఆన్‌లైన్‌లో లేవని ఆందోళన చెందుతున్నారన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుని, అర్హుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్‌ను కోరారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సంగి రాజు, జీడి రాజు, రాజయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఇడిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నీతి ఆయోగ్ మార్గదర్శకాల్లో పని చేయాలి

నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసుమి బసు

గణపురం : మిల్లెట్ ప్రాసెసింగ్‌ను పరిశీలిస్తున్న పౌసుమి బసు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : నీతి ఆయోగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు ముందుకు వెళ్లాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసుమి బసు అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఆమె విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డీఆర్డీఏ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. నీతి ఆయోగ్ జయశంకర్ భూపాలపల్లిని యాస్పిరేషన్ జిల్లాగా ప్రకటించిందని, సంబంధిత శాఖల అధికారులు యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో వ్యత్యాసం రాకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డేటా ఖచ్చితత్వం అవసరమన్నారు. అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలను గుర్తించి, వాటి అమలుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు గ్రూప్ డిస్కస్ పెట్టాలని, గృహ సందర్శన ద్వారా నిరంతరం గర్భిణుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. నూరు శాతం అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి తేవాలని, 5 కిలోమీటర్ల పరిధిలో బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి..

గణపురం : మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌తో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసుమి బసు అన్నారు. సోమవారం ఆమె చెల్పూర్‌లో స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపార అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డీఆర్డీఏకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. నిర్వహణ బావుందని వైద్యాధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఆర్డీవో నరేశ్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఏవో విజయ భాస్కర్, డీఈవో రాజేందర్, పశు సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణిలో 50 దరఖాస్తుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

ములుగురూరల్, డిసెంబర్30 : ములుగు కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు ప్రజల నుండి 50 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ సమస్యలపై 13, గృహ నిర్మాణ శాఖకు 7, ఫించన్ కోసం 3, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 3, ఇతర శాఖలకు 24 వినతులు వచ్చినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు వీటిపై నిర్లక్ష్యం వహించకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీలను పునరుద్ధరించాలని వినతి

ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను ప్రభుత్వం పునరుద్ధరించాలని గౌడ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్‌ను అందించాలని కోరారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్‌గౌడ్, జేఏసీ నాయకుడు ముంజాల భిక్షపతిగౌడ్, రాజుగౌడ్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

గిరిజన దర్బార్‌లో వినతులు

వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రమిశ్రా

ఏటూరునాగారం, డిసెంబర్ 30 : ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలువురు గిరిజనులు పాల్గొని తమ వినతులను పీవో చిత్రామిశ్రాకు అందజేశారు. వాజేడు మండలం పూసూరుకు చెందిన నల్లబోయిన శ్రావణి చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో తనను పీఈటీగా నియమించాలని విన్నవించారు. చెరుకూరుకు చెందిన చింత సాంబయ్య గిరి వికాస్ కింద బోరు మంజూరు చేయాలని కోరారు. మంగపేట మండలం రాజుపేట, రామచంద్రునిపేటలోని ఎస్టీ వాడల్లో సీసీ రోడ్డు నిర్మించాలని బొగ్గం సుశీల, సున్నం సమ్మయ్య కోరారు. బోర్‌వెల్‌కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన గడ్డ మీద సాంబయ్య విన్నవించారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇప్పించాలని యాకూబ్ పాషా కోరారు. తాడ్వాయి మండలం వీరాపూర్‌కు చెందిన ఊకె వసంత పీఈటీగా నియమించాలని కోరారు. మండల కేంద్రంలోని కొమురంభీం నగర్‌లో సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కబ్బాక శ్రావణ్‌కుమార్, వంక నరేశ్ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తిప్పనపల్లి సుదర్శన్ విన్నవించారు. ఏపో రాజ్‌కుమార్,ఎస్‌వో సురేశ్ బాబు, జియాలాజిస్టు కిశోర్, జేడీఎం కొండల్‌రావు, ఆర్‌బీవో ప్రిన్సిపాల్ జగన్ మోహన్‌రెడ్డి, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, డీటీ అనిల్ పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలి

మహాముత్తారం డిసెంబర్ 30 : రైతులు అమ్ముతున్న అన్ని రకాల వడ్లకు వెంటనే బోనస్ చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాదారం మల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్నాలకే బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమే అన్నారు. ఇటీవల అమ్మిన సన్న వడ్లకు కూడా బోనస్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. సమస్యపై వెంటనే దృష్టి సారించి రైతుల ఖాతాలలో బోనస్ జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాధారస్వామి, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేశ్, పాలకుర్తి తిరుపతి, వేల్పుల అర్జయ, వేల్పుల ప్రభాకర్, పుట్టల పోచయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల చెల్లించాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 30 : పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఆర్డీవో మంజీరాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కార్యదర్శులు రూ.లక్షల్లో అప్పులు తెచ్చి పనులు చేయిస్తున్నారన్నారు. చేసిన పనులకు స్పెషలాఫీసర్లు బిల్లులపై సంతకాలు పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, భూపాలపల్లి మండల కన్వీనర్ గుండ్ల ఓంకార్, నాయకులు బండారి దశరథ్, మోకిడి అశోక్ పాల్గొన్నారు.

హమాలీల నిరవధిక సమ్మె నోటీసు

మహదేవపూర్, డిసెంబర్ 30 : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ హమాలీలు, స్వీపర్లు నిరవధిక సమ్మె నోటీసును సోమవారం జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్‌కు అందజేశారు. గత రేట్లు డిసెంబర్ 31తో ముగుస్తాయని, పెంచిన రేట్లు జనవరి 1 నుంచి అమల్లోకి తేవాలన్నారు. పెంచిన రేట్లపై జీవో విడుదల చేసి నెలలు గడుస్తున్నా నేటికీ అమల్లోకి రాకపోవడం దారుణమన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మెలో పాల్గొంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం మేస్త్రీ కాల్నేని రాములు, బాలయ్య, ధర్మయ్య, అంజి, సంపత్, వెంకటయ్య, రాజేశ్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కాటారం, డిసెంబర్ 30 : రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని కాటారం గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ బీ లాలు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో నిర్ణీత సీట్లు ఉంటాయని, అలాగే 6 నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1వరకు దరఖాస్తులకు గడువు ఉన్నట్లు సూచించారు.

రోడ్డుపై చిప్స్ పోని గుంతలు పూడ్చిన అధికారులు

జాతీయ రహదారిపై గుంతలు పూడ్చివేత

'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

వాజేడు, డిసెంబర్ 30 : మండలంలోని ప్రగ్గళపల్లి శివారులో వెంకటాపురం మండలానికి వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేశారు. ఈ నెల 23న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'దెబ్బతిన్న ఎన్‌హెచ్ రహదారి.. పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన సంబంధిత శాఖ అధికారులు ప్రగ్గళపల్లి శివారుతో పాటు, మొరుమురుకాలనీ అల్లివాగు సమీపంలో సోమవారం చిప్స్ పోసి గుంతలను పూడ్చివేశారు. గుంతలమయంగా ఉన్న రహదారి మెరుగు పడడంతో ఇటుగా ప్రయాణం చేసే వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లను అందజేస్తున్న ఎస్పీ శబరీశ్

వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ములుగు ఎస్పీ శబరీశ్

ములుగురూరల్, డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వేడుకలను రాత్రి 12.30 గంటల వరకు ముగించుకోవాలని సూచించారు. రోడ్లపై న్యూసెన్స్, ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, డీజేలను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ములుగు జిల్లా పోలీసులు రికవరీ చేసిన 55 సెల్‌ఫోన్లను ఎస్పీ శబరీశ్ తన కార్యాలయంలో బాధితులకు అందజేశారు. జిల్లాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, నెల రోజుల వ్యవధిలోనే 55 ఫోన్లు రికవరీ చేసినట్లు తెలిపారు. 2024లో మొత్తం 404 ఫోన్లు రికవరీ చేసినట్లు వివరించారు. సీసీఎస్ సీఐ రమేశ్, కానిస్టేబుళ్లు రాజ్‌కుమార్, నాగరాజు, మధు, రాజేంద్రప్రసాద్, ఎస్‌బీ సీఐ అజయ్ పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు

గోవిందరావుపేట, డిసెంబర్ 30 : యువత మత్తుకు బానిస కావొద్దని, జిల్లాను గ్రడ్స్ రహితంగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యమని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడవద్దని సూచించారు. మండలంలో నిరంతరం తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

గణపురం, డిసెంబర్ 30 : శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రేఖ అశోక్ హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సూచనలు పాటించాలన్నారు. మంగళవారం, బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు తనిఖీలు ముమ్మరం చేస్తామని ఆర్డీఏ నియమాలు పాటించని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'కౌన్సిలర్ బెదిరింపులకు భయపడేది లేదు'

కృష్ణకాలనీ, డిసెంబర్ 30 : సమస్యలు పరిష్కరించాలని కోరినందుకు కాంగ్రెస్ పార్టీ అండతో కాలనీ ప్రజలు, మహిళలను 25వ వార్డు కౌన్సిలర్ సజ్జనపు స్వామి బెదిరింపులకు గురి చేస్తున్నాడని, వాటికి భయపడేది లేదని సీపీఐ మహిళా నాయకులు పెద్దమాముల సంధ్య, బల్ల సత్యవతి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే కౌన్సిలర్ అందుబాటులో ఉండడం లేదన్నా రు. గత మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ తరపున గెలిచి అభివృద్ధి పేరిట మూడు పార్టీలు మారి ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఉంటూ సమస్యలు పరిష్కరించాలే తప్ప, సమస్యను చెప్పిన వారిని బెదిరిస్తే ఊరుకునేదిలేదన్నారు. సమావేశంలో పల్లెర్ల రజిత, నాగమణి పాల్గొన్నారు.

నాగరాజు మృతితో విషాదఛాయలు

గోవిందరావుపేట, డిసెంబర్ 30 : మండలంలోని పస్రా గ్రామానికి చెందిన మోపిదేవి నాగరాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జంగాలపల్లి నుండి పస్రా వస్తున్న క్రమంలో ఎర్రగట్టమ్మ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నెల బాబు ఉన్నారు. వారిని చూసి స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

'ఆదివాసీలకు విద్య అందని ద్రాక్ష'

వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 30 : ఏజెన్సీలో ఆదివాసీలకు విద్య అందని ద్రాక్షలా మారిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకుడు ఉయిక శంకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ పరిధి వెంకటాపురం(నూ) మండలంలోని కలిపాక, ముత్తారం, కన్నాయిగూడెం మండల పరిధిలో సర్వాయి, కన్నాయిగూడెం, వెంకట్రావ్‌పల్లి, ఏటూరునాగారం మండలం వీరాపురం, శంకరాయిపల్లి, వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లె పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక నాలుగు నెలలుగా మూతపడ్డాయన్నారు. మంత్రి సీతక్క సొంత జిల్లాలోనే ఇలా ఉన్నా ఆమె పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పూనెం సాయి, కోర్సా నర్సింహమూర్తి పాల్గొన్నారు.

'సభకు ఆదివాసీలు తరలిరావాలి'

వాజేడు, డిసెంబర్ 30 : ఆదివాసీ హక్కులు, చట్టాలపై జనవరి 8న వెంకటాపురం మండలంలో నిర్వహించనున్న సభకు ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం మండల అధ్యక్షుడు మద్ద నరసింహులు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం కోరం సందీప్ అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మడకం గణేశ్, పోడెం రాజేశ్, గుర్రపు సాయి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

ములుగురూరల్, డిసెంబర్ 30 : వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు ఎండీ షఫీ అన్నారు. సోమవారం ములుగులో యూనియన్ సమావేశాన్ని నిర్వహించగా ఆయన మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను ఇప్పించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదిరాల వాసుదేవ్, ఉపాధ్యక్షులు బేతి సతీశ్‌యాదవ్, గంపల శివ, సభ్యులు జాలిగం శ్రీనివాస్, ఎనగందుల కొమురయ్య, జినుకల ప్రభాకర్, శ్రీను, చుంచు రమేశ్, చింతల దేవేందర్, ముండ్రాతి ప్రతాప్, నిమ్మగడ్డ శ్రీను, ధర్మపురి శ్రీను, దుర్గారావు, నాగరాజు, హరికృష్ణ, నర్సింహారావు, రాజు, శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

అదుపులోనే శాంతిభద్రతలు

- డిసెంబర్ 27 వరకు 3,306 కేసులు నమోదు
- డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశాం
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, గత ఏడాదితో పోల్చితే క్రైం రేటు స్వల్పంగా పెరిగిందని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రైం రిపోర్టును ఎస్పీ మీడియాకు వివరించారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 2023లో జిల్లాలో 3,062 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది డిసెంబర్ 27 వరకు 3,306 కేసులు నమోదయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లను తగ్గించామని, నేరాలకు పాల్పడకుండా నియంత్రిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్‌రావు, నారాయణనాయక్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శాఖ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రజలకు ఆయన ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వేడుకలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలని, తర్వాత కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్స్‌కు వాహనాలు ఇవ్వొవద్దని, పటాకులు, డీజేలు నిషేధమన్నారు.

పైరవీలు లేకుండా పౌరులకు సేవలందిస్తాం..

ఎలాంటి పైరవీలు లేకుండా పౌర సేవలు అందిస్తామని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా దివస్‌లో బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ సీఐ, ఎస్సైలను ఫోన్‌లో ఆదేశించారు. పోలీసుల సేవలు పొందేందుకు ప్రజలు నిర్భయంగా స్టేషన్లకు వెళ్లాలని ఎస్పీ సూచించారు.

రాకేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

బోనాలతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

సీఆర్పీల సమ్మెకు రాకేశ్‌రెడ్డి సంఘీభావం

ములుగురూరల్, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. వారికి మద్దతుగా దీక్షలో కూర్చొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వారు రాకేశ్‌రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని సీఎం అవ